6	Equity share capital (face value of ₹10/- each)	287.65	287.65	287.28	287.65	287.65	287.65	287.28	287.65
7	Reserves (excluding revaluation reserve) as shown in the audited balance sheet				14,149.68				12,842.01
8	Earnings per equity share(face value of ₹10/- each) (not annualised for quarter)								
	(a) Basic (in ₹)	29.56	36.91	25.94	129.10	25.69	32.45	22.97	130.88
	(b) Diluted (in ₹)	29.50	36.84	25.84	128.84	25.65	32.42	22.88	130.62

Note :
1. The above financial results for the quarter ended June 30, 2026 have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on July 29, 2026.
2. The above is an extract of detailed format of the financial results for the quarter ended June 30, 2026 filed with the stock exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the standalone and consolidated unaudited financial results for the quarter ended June 30, 2026 are available on www.waaree.com, www.nse.com and www.bseindia.com

Scan This QR Code to Download The Un-Audited Financial Results For The First Quarter Ended June 30, 2026

For and on behalf of the Board of Directors
Sd/-
Hitesh P Mehta
Whole Time Director
(DIN 00207506)

Place: Mumbai
Date: July 29, 2026

Registered Office: 602, Western Edge-I, Off Borivali (E), Mumbai - 400066, Maharashtra, India | CIN:L29248MH1990PLC059463
Contact us : 1800 2121 321 | 022-69395500 | investorrelations@waaree.com | www.waaree.com

NILE LIMITED

An ISO 9001 Company

CIN: L27029AP1984PLC004719
Regd. Office: Plot No 38 & 40, APIIC Industrial Park, Gajulamandyam (V), Renigunta (M),Tirupati - 517520, Chittoor Dist., Andhra Pradesh
Corp.Office: Plot No.24A/A, MLA Colony, Rd. No.12, Banjara Hills, Hyderabad- 500 034, Telangana. Ph.: 040-23606641, Fax: 040-23606640
E-mail: legal@nilelimited.com; Website: www.nilelimited.com

NOTICE TO SHAREHOLDERS
Transfer of shares to IEPF

In terms of Section 124(6) of the Companies Act, 2013 ('the Act'), read with Investors Education Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016, ('the Rules') the Company will transfer those equity shares to the Investor Education and Protection Fund (IEPF), in respect of which dividend amounts have not been claimed and/or paid for seven consecutive years or more.

As per the Rules, the Company sent letters to those shareholders who did not claim/not encash dividend instruments for the last seven years, and whose shares are proposed to be transferred to the IEPF, unless they claim the unclaimed and unpaid dividends on or before 30.10.2026. The details of such shares are also displayed on the website of the Company (www.nilelimited.com).

Therefore, Notice is hereby given to all such shareholders to take appropriate action and submit the requisite documents to claim such unclaimed/unpaid dividends declared by the Company for FY 2019-20 onwards immediately. In the absence of receipt of a valid claim along with the required documents from the concerned shareholder, the Company will proceed to transfer the said shares to the IEPF without further notice.

No claim shall lie against the Company in respect of the unclaimed dividend amount and shares transferred to IEPF after that. However, the shareholders can claim the shares transferred to IEPF by complying with the due procedure given in the Rules, details of which are available at "www.iepf.gov.in".

For any information/clarification on the matter, the concerned shareholder may contact the Company or XL Softech Systems Ltd., Registrar and Transfer Agent (RTA) at # 3, Sagar Society, Banjara Hills, Hyderabad, Telangana, India- 500034, E-mail: xlfield@gmail.com.

For Nile Limited
Sd/-
Rajani K
Company Secretary

Place: Hyderabad
Date: 29th July, 2026

COLGATE-PALMOLIVE (INDIA) LIMITED

CIN: L24200MH1937PLC002700
Registered Office: Colgate Research Centre, Main Street, Hiranandani Gardens, Powai, Mumbai 400 076
Email Id: investors_grievance@colpal.com **Website**: www.colgatepalmolive.co.in
Tel: +91 (22) 6709 5050

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE FIRST QUARTER ENDED JUNE 30, 2026

(Rs. in Lakhs)

	Particulars	Quarter Ended June 30, 2026 (Unaudited)	Quarter Ended March 31, 2026 (Audited)	Quarter Ended June 30, 2025 (Unaudited)	Year Ended March 31, 2026 (Audited)
1	Revenue from operations	160,330	159,535	143,406	603,504
2	Profit before Exceptional Item and Tax	46,553	49,061	43,195	180,893
3	Profit Before Tax (After Exceptional Items)	46,219	47,403	43,195	178,396
4	Net Profit After Tax for the period	34,308	35,332	32,062	132,531
5	Total comprehensive income for the period	34,308	34,217	32,062	131,010
6	Paid-up Equity Share Capital (Face value: Re 1/- per share)	2,720	2,720	2,720	2,720
7	Reserve excluding Revaluation Reserve	-	-	-	155,691
8	Basic and Diluted Earnings per share (of Re 1/- each)	12.61	12.99	11.79	48.73

Notes:

The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the website of the Company at https://www.colgatepalmolive.co.in/ and on the websites of the Stock Exchanges where the shares of the Company are listed i.e. https://www.bseindia.com/ and https://www.nseindia.com/.

Colgate-Palmolive (India) Limited

Prabha Narasimhan
Managing Director and CEO
DIN : 08822860

Mumbai
July 29, 2026

गार्डन रीच शिपबिल्डर्स एण्ड इंजीनियर्स लिमिटेड
Garden Reach Shipbuilders & Engineers Limited

जी आर एस ई
GRSE
एक नवरत्न केंद्रीय सार्वजनिक क्षेत्र उपक्रम
A NAVRATNA CPSE

(भारत सरकार का उपक्रम / A Govt. of India Undertaking), रक्षा मंत्रालय / Ministry of Defence
Regd and Corp Office: GRSE BHAVAN, 61, Garden Reach Road, Kolkata - 700 024
Phone: 033-2469-8101, **Fax:** 033-24698150
Web: www.grse.in; (CIN: L35111WB1934GOI007891)

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30th JUNE, 2026

(₹ in Lakh, Except EPS)

Sl. No.	Particulars	For the Quarter ended 30.06.2026 Unaudited	For the Quarter ended 31.03.2026 Audited	For the Quarter ended 30.06.2025 Unaudited	For the Year ended 31.03.2026 Audited
1.	Total Income from Operations	1,81,461.59	2,11,921.25	1,30,986.94	7,00,215.78
2.	Net Profit for the period (Before Tax, Exceptional and/or Extraordinary items#)	23,152.61	41,085.25	16,671.73	1,00,469.59
3.	Net Profit for the period Before Tax (After Exceptional and/or Extraordinary items#)	23,152.61	41,085.25	16,671.73	1,00,469.59
4.	Net Profit for the period After Tax (After Exceptional and/or Extraordinary items#)	17,283.76	30,319.91	12,017.52	74,793.44
5.	Total Comprehensive Income for the period [Comprising Profit for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	17,354.34	30,646.05	11,953.50	75,075.74
6.	Equity Share Capital	11,455.20	11,455.20	11,455.20	11,455.20
7.	Reserves (excluding Revaluation Reserve)	–	–	–	2,51,156.52
8.	Earnings Per Share (of ₹ 10 each) Basic & Diluted (in ₹) (Not Annualised except for 31.03.2026)	15.09	26.47	10.49	65.29

Notes :

1. The above Unaudited Financial Results for the quarter ended 30th June, 2026 have been reviewed and approved by the Board of Directors at the Meeting held on 29th July, 2026 and taken on record.
2. The above is an extract of the Unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Unaudited Financial Results is available on the Company website of the National Stock Exchange of India (**www.nseindia.com**) and BSE Limited (**www.bseindia.com**) and also on the Company's website at **https://grse.in/financial-results/GRSE%20-%20Unaudited%20Financial%20Results%20-%20Q1%20FY%2026-27.pdf**
3. # - Exceptional and/or Extraordinary items adjusted in the Statement of Profit and Loss in accordance with Ind-AS Rules.

Place : Kolkata
Date : 29th July, 2026

Scan this QR Code to download Unaudited Financial Results for the Quarter Ended 30th June, 2026

For and on behalf of the Board of Directors

Sd/-	Sd/-
Niranjan Mukund Bhalerao	Cmde Hari P R, IN (Retd.)
Director (Finance) & CFO	Chairman & Managing Director
DIN - 10941391	DIN - 08591411

Shristi Infrastructure Development Corporation Limited

CIN: L65922WB1990PLC049541
Regd. Office: Plot No. X-1, 2 & 3, Block-EP, Sector-V, Salt Lake City, Kolkata - 700091; Telephone No.: 033 4020 2020
Website: www.shristicorp.com; Email: investor.relations@shristicorp.com

NOTICE TO SHAREHOLDERS
Transfer of equity shares to Investor Education and Protection Fund ("IEPF")

This notice is hereby given pursuant to the provisions of the Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016, as amended ('the IEPF Rules') and Companies Act, 2013 ('the Act').

Pursuant to Section 124(6) of the Act read with Rule 6 of the IEPF Rules, as amended from time to time, the Company is required to transfer all shares held in physical form as well as electronic form ("shares") in respect of which dividends remain unclaimed/unpaid for a period of seven consecutive years, to the IEPF Demat Account established by the IEPF Authority.

Accordingly, all the shareholders whose dividend for the financial year 2018-19 onwards has remained unpaid/unclaimed the corresponding shares will be due to be transferred to Demat Account of IEPF Authority as per said the IEPF Rules. The Company has sent individual notices at the latest available addresses of the shareholders, whose dividends are lying unclaimed for last 7 (seven) years, advising them to claim the dividends expeditiously. The Company has also uploaded full details of such shareholders including their name, folio number or DP ID/Client ID, etc. on its website i.e. **www.shristicorp.com**.

Accordingly, the concerned shareholders are requested to reply and claim all their unclaimed dividends on or before November 1, 2026. In case the Company does not receive any communication from the concerned shareholders by the aforesaid date, the Company shall with a view to comply with the requirements set out in the IEPF Rules, transfer the shares to the Demat Account of IEPF, without any further notice. No claim shall lie against the Company in respect of Unclaimed Dividend/Shares transferred to IEPF in compliance with the IEPF Rules.

Shareholders may note that once these shares are transferred to the IEPF by the Company, such shares may be claimed by the concerned shareholder only from IEPF authority by following the procedure prescribed under the aforesaid the IEPF Rules. For any clarification on this matter, shareholders may contact Company's Registrar and Transfer Agent, M/s Kfin Technologies Limited, Selenium Tower B, Plot 31-32, Financial District, Nanakramguda, Hyderabad-500032, Tel.: 040 67161571, Fax: 040 23420814, Email: **einward.ris@kfintech.com**

Members are encouraged to furnish / update their PAN, KYC details including contact details & bank account details, Nomination and specimen signature with the RTA / the Company in specified forms, as mandated by the Securities and Exchange Board of India ("SEBI") vide Master Circular dated February 06, 2026. Members are requested to note that outstanding dividends shall be credited to the bank account of Member(s) holding shares in physical form ONLY if the Folio is KYC compliant and Nomination details are registered.

Lastly, as part of the initiative taken by the Investor Education and Protection Fund Authority (IEPFA), Ministry of Corporate Affairs vide notice dated March 27, 2026, regarding "Request to initiate second 100 days campaign - "Saksham Niveshak" for KYC and other related Updations and Shareholder Engagement to prevent Transfer of Unpaid/Unclaimed Dividends to IEPF", the Company do hereby request to all its shareholders to ensure that their KYC details, bank mandate, contact information, and other relevant records are updated with the Company or their Depository Participant/Registrar and Share Transfer Agent at the earliest.

For Shristi Infrastructure Development Corporation Limited
Sd/-
Krishna Kumar Pandey
Company Secretary & Compliance Officer
M. No. ACS. 26053

Place : Kolkata
Date : 29.07.2026

Jubilant Pharmova Limited

(CIN: L24116UP1978PLC004624)
Registered Office: Bhartiagram, Gajraula, District Amroha - 244223, Uttar Pradesh, India
Website: www.jubilantpharmova.com
Email: investors@jubl.com **Phone:** +91-5924-267437

NOTICE TO SHAREHOLDERS

TRANSFER OF EQUITY SHARES TO INVESTOR EDUCATION AND PROTECTION FUND

Notice is hereby given that pursuant to the provisions of Section 124(6) of the Companies Act, 2013 read with the Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016, as amended (the 'IEPF Rules'), all shares in respect of which dividend has remained unclaimed/unpaid for seven consecutive years or more are required to be transferred by the Company in favour of the Investor Education and Protection Fund ('IEPF').

In pursuance of the IEPF Rules, the Company has sent necessary intimation to the concerned shareholders who have not claimed/ encashed dividend for the Financial Year 2018-19 and all subsequent dividends declared by the Company and whose shares are liable to be transferred to IEPF. The details of such shareholders have also been uploaded on the website of the Company at https://www.jubilantpharmova.com/investors/unclaimed-dividend-and-shares. The shareholders may access the website of the Company to verify the details of the shares liable to be transferred to IEPF.

The concerned shareholders are requested to claim their unpaid dividend for the Financial Year 2018-19 onwards, by making an application to the Share Transfer Agent of the Company i.e. Alankit Assignments Limited. In case a valid claim for the unpaid dividend is not received by Alankit Assignments Limited **on or before August 31, 2026** to enable us to pay dividend to the shareholders within prescribed time limit, the Company shall transfer such shares and unclaimed dividend thereon to IEPF in compliance with the provisions of the IEPF Rules.

Shareholders may kindly note that the shares transferred to IEPF including the benefits accruing on such shares, if any, can be claimed by them from the IEPF Authority after following the procedure prescribed under the IEPF Rules.

In case the shareholders have any queries in this regard, they may contact Alankit Assignments Limited (Unit: Jubilant Pharmova Limited), 205-208, Anarkali Complex, Jhandewalan Extension, New Delhi - 110055 or through email at rta@alankit.com or investors@jubl.com, Telephone No. 011 - 42541234.

For **Jubilant Pharmova Limited**
Sd/-
Naresh Kapoor
Company Secretary
Membership No: A11782

Date: July 29, 2026
Place: Noida

నవంబర్‌లో నా పొలిటికల్ డిజైన్ ప్రకటిస్తా

● టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాట్ కామెంట్స్

సంగారెడ్డి, ఆంధ్రప్రభ ప్రతినిధి: నవంబర్‌లో నా పొలిటికల్ డిజైన్ ప్రకటిస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు, ప్రభుత్వ వ్యవహారాలపై మూడున్నరేళ్లుగా తాను ఎలాంటి బహిరంగ వ్యాఖ్యలు చేయలేదని, అందుకు కారణం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఇచ్చిన మాటేనని ఆయన వెల్లడించారు. సంగారెడ్డిలో బుధవారం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. తాను మనసులో ఒకటి పెట్టుకుని బయట మరొకటి మాట్లాడే వ్యక్తిని తాను కాదన్నారు. ప్రస్తుతం పీఏసీ సమావేశాల్లో చర్చించిన విషయాలు కూడా బయటకు వస్తుండటంతో ఆ సమావేశాలకు వెళ్లడం మానేశానన్నారు. సంగారెడ్డి రాంనగర్‌లోని రామ్ మందిర్ నుంచి విద్యార్థి నేతగా ప్రారంభమైన తన రాజకీయ ప్రయాణం, ఢిల్లీలో రాహుల్ గాంధీ నివాసంలో ఆయన ఎదుట కూర్చునే స్థాయికి చేరిందని చెప్పానన్నారు. రాజకీయంగా తన మనసులో ఒక కోరిక ఉందని, ఇప్పటికే ఒక రాజకీయ ప్రణాళిక సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఆ పొలిటికల్ డిజైన్‌ను నవంబర్‌లో వెల్లడిస్తానని ప్రకటించారు. కాగా ఆయన తాజా వ్యాఖ్యలు రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర చర్చకు దారితీశాయి.

తక్షణమే ఫీజు బకాయిలు చెల్లించాలి

● రేపు తరగతుల బహిష్కరణ, కలెక్టరేట్ల ముట్టడి

● ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో: సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలని అడిగితే, ఆంధ్రా, తెలంగాణ అంటూ మాట్లాడుతున్నారని వెల్లడించారు. సీఎం హోదాలో ఉండి అలా మాట్లా డొచ్చా అని ప్రశ్నించారు. తాను 50 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు 16 వేల ఉద్యమాలు చేశానని, భవిష్యత్‌లోనూ చేస్తానని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఫీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ, ఉద్యమకారులపై ఎదురుదాడి చేయడం సీఎంకి తగదన్నారు.

ఉద్యమాల వలన విద్యార్థులు, నిరుద్యోగుల్లో వచ్చిన అసంతృప్తితోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల స్థాయి విద్యార్థులకు ఒక్కొక్కరికి 15 వేలు స్కాలర్ షిప్ ఇస్తున్నారని, తెలంగాణ ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం ఫీజుల స్కీమ్ 2500 కోట్లు విడుదల చేస్తున్నారన్నారు. తాను విమర్శలు చెయ్యనని, కానీ ఫీజు బకాయి ఇచ్చి స్కీమును యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల తరగతులు బహిష్కరణ, కలెక్ట రెట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో ఆఫీస్ ల ముట్టడికి ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

వ్యవసాయ మార్కెట్లను బలోపేతం చేయండి

ప్రభుత్వానికి రైతు కమిషన్ వినతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వ్యవసాయ మార్కెట్లలో కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు మార్కెట్లను బలోపేతం చేయడం, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజును తెలంగాణ రైతు కమిషన్ కోరింది. ఈ మేరకు సచివాలయంలో బుధవారం సీఎస్‌ను రైతు కమిషన్ బృందం కలిసింది. వ్యవసాయ మార్కెట్ల బలోపేతంతోపాటు అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ల పరిస్థితులపై సమగ్ర నివేదికను సీఎస్‌కు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు గోపాల్‌రెడ్డి, భవానీరెడ్డి అందజేశారు. రాష్ట్రంలోని ప్రధాన వ్యవసాయ మార్కెట్ల పర్యటన సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కనీస మౌలిక సదుపాయాల కొరత, కమిషన్ ఏజెంట్లు, దళారీల దోపిడీ, అవినీతి, అక్రమాలు, మార్కెట్ అధికారుల పర్యవేక్షణలో ఉన్న లోపాలను నివేదికలో పొందుపరిచినట్లు కమిషన్ వివరించింది. బీఆర్కే భవన్‌లో రైతు కమిషన్ నిర్వహించిన సమీక్షసమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు, అధికారులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, రైతులు చేసిన సూచనలు, అభిప్రాయాలను కూడా సీఎస్ దృష్టికి తీసుకెళ్లింది. నివేదికను పరిశీలించి సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ హామీ ఇచ్చినట్లు రైతు కమిషన్ తెలిపింది.

తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట పనులు

● మహారాష్ట్రతో త్వరలో చర్చలు

● 152 నుంచి 148 అడుగుల ఎత్తుతో నిర్మాణానికి నివేదిక

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణ పనుల కసరత్తును రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆనకట్ట ముందస్తు లభ్యత వివరాల నివేదిక సిద్ధమవుతోంది. 152 నుంచి 148 అడుగుల ఎత్తుతో నిర్మిస్తే లభ్యమయ్యే జలాలతో నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. అటు మహారాష్ట్రతో వీలైనంత త్వరగా చర్చలు జరపాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం కోసం ప్రీ ఫీజిబిలిటీ నివేదికను ఆర్‌వీ అసోసియేట్స్ సంస్థ ఇప్పటికే సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం. అయితే అందులో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని సూచించినట్లు తెలిసింది. వాటిని పరిగణలోకి తీసుకొని నివేదికకు తుది మెరుగులు దిద్దుతున్నట్లు సమాచారం. తుమ్మిడిహెట్టి వద్ద రెండు ఆనకట్టలుగా ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించినట్లు తెలిసింది. వైన్‌గంగ, వార్ధా నదులపై రెండు వేర్వేరు బ్యారేజీలను నిర్మించి కాంక్రీట్ బండ్‌తో అనుసంధానించాలని పేర్కొన్నట్లు సమాచారం.

152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మించాలని మొదటి నుంచి భావిస్తున్నారు. ఆ ఎత్తులో బ్యారేజ్ నిర్మిస్తే అక్కడ 165 టీఎంసీల వరకు నీటి లభ్యత ఉంటుందని నివేదించినట్లు తెలిసింది. 150 మీటర్ల ఎత్తులో 129 టీఎంసీలు, 149 మీటర్ల ఎత్తులో 80 టీఎంసీలు, 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే 58 టీఎంసీల వరకు నీటి లభ్యత ఉంటుందని పీఎఫ్ఆర్‌లో పేర్కొన్నట్లు సమాచారం.

మహారాష్ట్రతో త్వరలో చర్చలు

కేవలం సాంకేతిక అంశాలే కాకుండా ఆర్థిక అంశాలను కూడా అందులో పేర్కొనాలని చెప్పినట్లు సమాచారం. ఆనకట్టలు, కాల్వల నిర్మాణం వంటి పనులకు అయ్యే వ్యయం వివరాలను కూడా పొందుపర్చాలని సూచించినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు అవసరమైన మార్పులను కూడా ఆర్‌వీ అసోసియేట్స్ దాదాపుగా పూర్తి చేసినట్లు చెప్తున్నారు. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి తిరిగి సమర్పించనున్నట్లు సమాచారం. తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం విషయమై మహారాష్ట్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా చర్చలు జరపాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

దీనిలో భాగంగానే ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశారు. దీనిలో మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు అంగీకరించిందని గుర్తు చేశారు. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ వల్ల ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని చెప్పుకొచ్చారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లొస్తాయని, ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువేనని సీఎం ఆ లేఖలో పేర్కొన్నారు.

తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

(మొదటిపేజీ తరువాయి)

ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. వివాదాస్పద పర్యావరణ అనుమతుల అమలుకు అడ్డంకులు తొలగిపోవడంతో, రాష్ట్రంలో వేలాది ఎకరాలకు సాగునీటితోపాటు కోట్లాది మందికి తాగునీరు అందించే ఈ కీలక ప్రాజెక్టుల నిర్మాణ పనులకు దారి సుగమమైంది.

అనుమతులన్నీ చెల్లుబాటు

భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు. ఈ కీలక నిర్ణయంతో తెలంగాణ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టులైన పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి నిర్మాణాలకు పూర్తి చట్టబద్ధమైన రక్షణ దక్కింది.

న్యాయస్థానాల ఆదేశాల కారణంగా ఇన్నాళ్లూ పనుల్లో అడ్డంకులు ఎదుర్కొన్న ఈ ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు కొత్త ఊపిరి పోయనున్నాయి. ఈ తీర్పు కేవలం భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులకు మాత్రమే వర్తిస్తుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. గతంలో అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న కీలక ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ముప్పు లేదని తేల్చిచెప్పడంతో, రాష్ట్రవ్యాప్తంగా పనులు నిలిచిపోయిన రిజర్వాయర్లు, కాలువల నిర్మాణ ప్రక్రియ వేగవంతం కానుంది.

ఆఫీస్ మెమోరాండమ్‌లతో ఆపలేరు...!

తీర్పు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, చట్టాల అమలుపై సీజేఐ ధర్మాసనం అత్యంత కీలక వ్యాఖ్యలు చేసింది. కేవలం ఆఫీస్ మెమోరాండమ్‌లు లేదా కార్యనిర్వాహక ఉత్తర్వులతో చట్టాలను రూపుమాపడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. భవిష్యత్తులో ముందస్తు పర్యావరణ అనుమతులు లేని ఏ నూతన ప్రాజెక్టుకూ పర్యావరణ రక్షణ చట్టాలకు విరుద్ధంగా మినహాయింపులు లేదా అనుమతులు మంజూరు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

తెలంగాణకు ఎంతో మేలు

సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పుపై తెలంగాణ ప్రజలు, ప్రధానంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట ప్రాంతాల రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పర్యావరణ అనుమతుల వివాదం శాశ్వతంగా ముగియడంతో, నిధుల సమీకరణను వేగవంతం చేసి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు నీటిపారుదల శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ తీర్పుతో తెలంగాణ సాగునీటి రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైందని ఇరిగేషన్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

అర్చకుల సంక్షేమానికి కృషి

● దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

● పదోన్నతుల ఉత్తర్వుల పంపిణీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేవాదాయ శాఖలో ఉద్యోగుల పదోన్నతులు, అర్చకుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 51 మంది ఉద్యోగులకు వివిధ గ్రేడ్‌లలో కార్యనిర్వహణాధికారులుగా (ఈవోలు) పదోన్నతి ఉత్తర్వులు అందజేయడంతో పాటు, అర్చక సంక్షేమ నిధి కింద 15 మంది అర్హులైన అర్చకులు, వారి కుటుంబ సభ్యులకు పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణాల మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 48 మంది ఉద్యోగులకు గ్రేడ్-3 ఈవోలుగా, ఇద్దరికి గ్రేడ్-2 ఈవోలుగా, ఒకరికి గ్రేడ్-1 ఈవోలుగా పదోన్నతులు కల్పించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు దేవాలయాల్లో సేవల నాణ్యతను పెంచే దిశగా ప్రభుత్వం సంస్కరణలు చేపడుతోందన్నారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే ఉద్యోగులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం లేదా గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు, రివార్డులు అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

వ్యవసాయ లాజిస్టిక్స్ బలోపేతమే లక్ష్యం

పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైతులకు మరింత వేగవంతమైన సేవలు అందించడం, వ్యవసాయ లాజిస్టిక్స్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. బుధ వారం పౌరసరఫరాల శాఖ భవన్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో సేకరణ కొనుగోలు కేంద్రాల్లో (పీపీసీలు) హమాలీల కొరతను అధిగమించి ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తిస్థాయి యాంత్రీకరణ దిశగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. సమావేశంలో ప్రధానంగా అధిక పరిమాణంలో ధాన్యం సేకరించే కేంద్రాల్లో ఆటోమేటెడ్ స్టాకర్లు, క్లీనర్-కమ్-బ్యాగింగ్ యంత్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, ఈ యంత్రాల వినియోగంతో మానవ శ్రమపై ఆధారపడటం తగ్గడంతో పాటు, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతమై రవాణా సమయం తగ్గనుందన్నారు. దీంతో సేకరణలో జాప్యాలు తగ్గి రైతులకు మరింత త్వరగా సేవలు అందే అవకాశం ఉందని తెలిపారు. కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీ) పరిధిలో ప్రత్యేక గోదాముల కోసం అనువైన స్థలాలను గుర్తించి ఖాళీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమం, సమర్థవంతమైన ధాన్యం సేకరణ, నిల్వ సామర్థ్య విస్తరణ, వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం సమన్వయంతో చర్యలు కొనసాగిస్తోందని సమావేశంలో అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, టీజీ మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ రాజ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో ఏడు సంవత్సరాల జైలు

పోక్సో అత్యాచార కేసుల ఎఫ్ఏసీ ప్రత్యేక సెషన్ జడ్జి డాక్టర్ పి శివరాంప్రసాద్

సూర్యాపేట కలెక్టరేట్, ఆంధ్రప్రభ: మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఏడు సంవత్సరాల జైలు శిక్ష 3000 జరిమానా విధిస్తూ పోక్సో అత్యాచార కేసుల ఎఫ్ఏసీ ప్రత్యేక సెషన్ జడ్జి డాక్టర్ పీ శివరాంప్రసాద్ బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. పాలకీడు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (8) స్థానిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నది. తండ్రి ఆటో డ్రైవర్. తల్లి కూలి పనులకు వెళుతుంది. 2019 జూలై 8న బాలిక పాఠశాల ముగిసిన అనంతరం సమీపంలోని అంగన్వాడీ పాఠశాలలో ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి బిస్కెట్ ఇప్పిస్తానని ఆశ చూపి బాలికను అంగన్వాడీ పాఠశాలలోని బాత్రూంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేయగా, బాలిక కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుండి పారిపోయారు. దీంతో బాలిక తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి పాలకీడు ఎస్సై సత్యనారాయణ, హుజూర్ నగర్ సిఐ ఎస్ రాఘవరావులు నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. సూర్యాపేట జిల్లా కోర్టులో వాదనలు సాగగా సాక్షాధారాలను పరిశీలించిన పోక్సో మరియు అత్యాచార కేసుల ఎఫ్ఏసి ప్రత్యేక సెషన్ జడ్జి డాక్టర్ పి శివరాం ప్రసాద్ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితునికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు మూడు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితురాలికి డిఎల్ఎస్ఎ ద్వారా ఐదు లక్షల నష్టపరిహారం అందజేయాలని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

దేశంలో పెరిగిన సైబర్ మోసాల కేసులు

● తెలంగాణలో అత్యధికం ● వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశంలో 2020 నుంచి 2024 మధ్య కాలంలో సైబర్ మోసాలు మూడింతలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2024 నాటికి అత్యధికంగా 18,922 సైబర్ కేసుల నమోదుతో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొంది. ఆ తర్వాతి స్థానాల్లో బీహార్ (4,020), మహారాష్ట్ర (2,827), ఒడిశా (1,546) నిలిచాయని తెలిపింది. ఈ మేరకు రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సైబర్ నేరాల్లో ఎంత డబ్బు కోల్పోయారు లేదా ఎంత రికవరీ చేశారనే పూర్తి సమాచారాన్ని ఎన్‌సీఆర్‌బీ ప్రత్యేకంగా నిర్వహించదని మంత్రి స్పష్టం చేశారు. సైబర్ నేరాలు ఏటికేడు పెరుగుతున్నట్లు కేంద్రం పేర్కొంది.

2020లో దేశవ్యాప్తంగా 10,395 కేసులు నమోదు కాగా, 2021లో 14,007 కేసులు, 2022లో 17,470, 2023లో 19,466, 2024లో 29,758 కేసులు నమోదైనట్లు తెలిపింది. వీటిలో సైబర్ నేరాల్లో అత్యధికంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫ్రాడ్స్ అత్యధికంగా ఉన్నట్లు తెలిపింది. 2024లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫ్రాడ్స్ కేసులు 4,659 నమోదు కాగా, క్రెడిట్, డెబిట్ కార్డ్ మోసాలు 3,829, మార్కెటింగ్, పెట్టుబడుల పేరిట మోసాలు 3,044, ఏటీఎం మోసాలు 1,659, ఫేక్ కాల్స్, విషింగ్ 1,264, గేమింగ్ యాప్స్, వెబ్‌సైట్ మోసాలు 1,019, ఓటీపీ ఫ్రాడ్స్ 965, ఈ-వాలెట్, యూపీఐ మోసాలు: 723 నమోదైనట్లు వెల్లడించింది.

నివారణ చర్యలు

సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సీ)ని ఏర్పాటు చేసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎఫ్సీఎఫ్ఆర్ఎంఎస్) ద్వారా 2026 జూన్ 30 నాటికి సుమారు 32.80 లక్షల ఫిర్యాదులకు సంబంధించి రూ.11,158 కోట్లకు పైగా బాధితుల సొమ్ము కాపాడగలిగినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ వేధింపుల వల్లే పెద్దికి అనారోగ్యం

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాంగ్రెస్ ప్రభుత్వం మానసిక వేధింపుల వల్లే నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రస్తుతం ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సివిల్ సప్లయిస్ శాఖలో జరిగిన రూ. 1100 కోట్ల కుంభకోణం, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో బంకర్ బెడ్ల కొనుగోలులో జరిగిన రూ. 15 వేల కోట్ల భారీ స్కామ్‌పై పెద్ది సుదర్శన్ రెడ్డి బయటపెట్టారని, దీనిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టులో పిల్ వేశారని, అందుకే ప్రభుత్వం ఆయనను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేసిందన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 25 ఏళ్లుగా ఉన్న వెపన్ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయకుండా రద్దు చేశారని, గన్‌మెన్లను కేటాయించకుండా ఆపారని అన్నారు.